ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.07.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత న్యాయ విచారణ వ్యవస్థలో మూడు కొత్త చట్టాలు -2023 భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత , భారతీయ సాక్ష్యా అధినియం చట్టాలు ఈరోజు నుండి అమల్లోకి వచ్చాయి.
2. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు చర్చ చేపట్టాయి.
3. జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ NTA 1,563 మందికి మళ్లీ నిర్వహించిన పరీక్షా ఫలితాలను, సభ్యులందరి ర్యాంకులను నీట్ యూజీ ప్రకటించింది.
4. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో భారత్-దక్షిణాఫ్రికా మహిళా జట్ల మధ్య జరుగుతున్న టెస్టు మ్యాచ్ నాల్గవ రోజు ఆట రెండవ ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా ఇప్పటి వరకు 5 వికెట్లు కోల్పోయి 302 పరుగులతో క్రీజ్ లో ఉంది.

## NEW CRIMINAL LAWS

భారత న్యాయ విచారణ వ్యవస్థలో మూడు కొత్త న్యాయ చట్టాలు -2023 భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత , భారతీయ సాక్ష్యా అధినియం చట్టాలు ఈరోజు నుండి అమల్లోకి వచ్చాయి. భారత ప్రభుత్వం రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలతో ఈ అంశంపై సమావేశాలను నిర్వహించి , కొత్త క్రిమినల్ చట్టాలను అమలు చేయడానికి అవసరమైన సాంకేతికత, సామర్థ్యం పెంపుదల , అవగాహనను కల్పించింది. గత ఏడాది శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లులను పార్లమెంట్ ఆమోదించింది. కొత్త క్రిమినల్ చట్టాలు న్యాయ

సాధనలో భారతీయ పౌరుల సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు గా భావిస్తున్నారు. ఈ చట్టాలు ప్రతిఒక్కరికీ న్యాయా న్ని మరింత అందుబాటులోకి తీసుకువస్తాయి. అందరికి సహాయకారిగా, సమర్థవంతమైన న్యాయ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా ఈ చట్టాలు అమలయ్యా యి. ఆన్‌లైన్‌లో కేసులను నమోదు చేయడం, ఏదైనా పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం, అలాగే బాధితులు ఎఫ్ఐఆర్ కాపీని ఉచితంగా పొందడం వంటివి కొత్త క్రిమినల్ చట్టాల ముఖ్య నిబంధనలలో ఉన్నాయి. ఇది కాకుండా , అరెస్టు అయిన సందర్భంలో , వ్యక్తి తన పరిస్థితి గురించి నచ్చిన వ్యక్తికి తెలియజేయడానికి హక్కు ఉంటుంది. కొత్త చట్టాలు మహిళలు , పిల్లలపై నేరాలకు సంబంధించిన దర్యాప్తులకు కూడా ప్రాధాన్యతనిచ్చాయి . కేసు నమోదు చేసిన రెండు నెలలలోపు సకాలంలో దర్యాప్తు పూర్తి చేసేలా ఈ చట్టాలు పనిచేస్తాయి. కొత్త క్రిమినల్ చట్టాలు దర్యాప్తు, విచారణ, కోర్టు విచారణలలో సాంకేతికతకు ప్రాధాన్యతనిచ్చినందున , నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ( NCRB) ప్రస్తుత క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ లు, సిస్టమ్స్ (CCTNS) అప్లికేషన్‌లో 23 క్రియాత్మక మార్పులు చేసింది.

**NSD**

## PAR-MOTION OF THANKS

లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఉభయ సభలు ఈరోజు చర్చ చేపట్టాయి. లోక్‌సభలో, బిజెపి ఎంపి అనురాగ్ సింగ్ ఠాకూర్ చర్చలో పాల్గొంటూ , గత పదేళ్లలో ప్రజల సంక్షేమం, ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయడం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రశంసించారు. 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని , 80 కోట్ల మందికి పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ప్రభుత్వం ఉచితంగా ఆహారధాన్యాలు అందించిందని వివరించారు. గత యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక వ్యవస్థ బలహీనమైన ఐదు కేటగిరీలో ఉండేదని , ఇప్పుడు మన దేశం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

మారిందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆయన అన్నారు. అంతకుముందు, సభ సమావేశమైనప్పుడు , ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల అంశాన్ని లేవనెత్తారు. పార్లమెంట్ కార్యకలాపాలు కొన్ని నియమాలు, సంప్రదాయాల ఆధారంగానే జరుగుతాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం తర్వాతే ఏదైనా చర్చ జరగాలని ఆయన ప్రతిపక్షాలను కోరారు. అనంతరం నీట్ అంశంపై ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

కాగా, రాజ్యసభలో, ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు , విపక్ష సభ్యులు వాయిదా నోటీసులను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అనుమతించలేదు. అనంతరం పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై సభలో చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే రాష్ట్రపతి ప్రసంగం ఒక దార్శనిక ప్రకటనగా ఉండవలసిందని, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో తెలియజేయవలసిందని అన్నారు. పేద , దళిత, మైనార్టీలకు సంబంధించి ఏమీ చెప్ప లేదని, కేవలం ప్రభుత్వాన్ని మెచ్చుకోవడానికే ఈ ప్రసంగం సాగినట్టు ఉందని ఆరోపించారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ లో మహాత్మా గాంధీ , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ , ఛత్రపతి శివాజీ విగ్రహాలను ఒక చోట నుంచి మరో చోటికి మార్చే నిర్ణయాన్ని ఖర్గే విమర్శించారు.

NSD

**PARLIAMENT - INDIA BLOC PROTEST**

ప్రతిపక్ష ఇండి కూటమి ఈరోజు పార్లమెంట్ వెలుపల ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, సిబిఐకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఈ నిరసనలో ప్రతిపక్ష నేత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి నాయకత్వం వహించారు. జైల్లో పెట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ మంత్రులను విడుదల చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు.

**NSD**

**PM-SAMPATHAN**

శ్రీలంకలో సీనియర్ రాజకీయ నాయకుడు, తమిళ్ జాతీయ కూటమి నేత ఆర్ సంపతన్ మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేశారు. తనకు ఆయనతో జరిపిన సమావేశాల జ్ఞాపకాలు ఎల్లప్పుడు గుర్తుంటాయని, శ్రీలంకలో తమిళ జాతీయుల శాంతియుత జీవనం, భద్రతా, సమానత్వం, న్యాయం, గౌరవం కోసం సంపతన్ నిరంతరాయంగా శ్రమమించారని నరేంద్రమోదీ గుర్తు చేసుకున్నారు. శ్రీలంక, భారత్ లోని ఆయ స్నేహితులు, అనుచరులకు సంపతన్ మరణం తీరని లోటని పేర్కొన్నారు.

**NSD**

**AMARNATH YATRA- SRINAGAR**

దక్షిణ కాశ్మీర్ లో వార్షిక అమర్ నాథ్ యాత్ర సజావుగా సాగుతోంది. 52 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 19వ తేదిన శ్రావణ పూర్ణిమ నాడు ముగుస్తుంది. అదే రోజున రక్షా బంధన్ పండగ జరుగుతుంది. ఈ యాత్ర ప్రారంభమైన దగ్గర నుంచి ఇప్పటి వరకు 28 వేల 534 మంది భక్తులు గుహాలయంలో మంచు లింగం దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పోలీసులు, సిఆర్పిఎఫ్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులు, ఇతర అనుబంధ దళాలు భద్రత విధులను నిర్వహిస్తున్నారు. గగనతల పహార కూడా కొనసాగుతోంది. నున్ వాన్, బల్తాల్, బేస్ క్యాంపుల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉంది.

**NSD**

**BJP-WEST BENGAL**

పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ గూండాయిజం పెరిగిపోతోందని బీజేపీ ఈరోజు విమర్శించింది. టిఎంసి అధినేత్రి , రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదని కొత్త ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... ఆ పార్టీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా ఆరోపించారు. టిఎంసి గుండాలు యదేచ్ఛగా రెచ్చిపోవడానికి కూడా మమత అనుమతిచ్చారని ఆరోపించారు. సందేశ్‌ఖలీ మాదిరిగానే పశ్చిమ బెంగాల్‌లో ఎక్కడ చూసినా

మమత పాలన వికృత రూపం కనిపిస్తోందని ఆయన అన్నారు. నార్త్ దినాజ్‌పూర్‌లోని బహిరంగ ప్రదేశంలో ఒక పురుషుడు , స్త్రీని కొరడాలతో కొట్టడం , శారీరకంగా వేధించడం TMC ప్రభుత్వ దుష్పరిపాలనకు మరొక సాక్ష్యమని ఆరోపించారు.

**NSD**

**NADDA-WEST BENGAL**

పశ్చిమ బెంగాల్‌లో ఒక భయానక వీడియో వెలుగులోకి వచ్చిందని ఇది కేవలం మతతత్వాలలో ఉన్న క్రూరత్వాన్ని గుర్తుచేస్తుందని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈరోజు అన్నారు. పరిస్థితులను మరింత దిగజార్చడానికి TMC క్యాడర్, ఎమ్మెల్యేలు ఈ చర్యను సమర్థిస్తున్నారని సోషల్ మీడియా పోస్ట్ లో నడ్డా ఆరోపించారు. సందేశ్‌ఖలీ , ఉత్తర దినాజ్‌పూర్ తదితర ప్రాంతాలే కాకుండా రాష్ట్రమంతటా మమతా బెనర్జీ పాలనలో మహిళలకు రక్షణ లేదని విమర్శించారు.

**NSD**

**NEET RETEST RESULT**

జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ NTA 1,563 మందికి పునర్ నిర్వహించిన ఫలితాలను, సభ్యులందరి ర్యాంకులను నీట్ యూజీ ప్రకటించింది. వీరి స్కోర్ కార్డులన్ని వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు ఎగ్జామ్స్ డాట్ ఎన్టిఏ డాట్ ఏసి డాట్ ఇన్ స్లాశ్ నీట్ వెబ్ సైట్ ని సందర్శించి ఫలితాలు తెలుసుకోవచ్చునని NTA తెలిపింది.

NSD

**WOMEN'S CRICKET**

మహిళల క్రికెట్‌లో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఏకైక టెస్టు మ్యాచ్ జరుగుతోంది. నాల్గవ రోజు ఆట రెండవ ఇన్నింగ్స్ లో, దక్షిణాఫ్రికా మధ్యాహ్న భోజన విరామ సమయానికి 5 వికెట్లు కోల్పోయి 302 పరుగులతో క్రీజ్ లో ఉంది. ఈ జట్టు ఇంకా 35 పరుగుల వెనుకంజలో ఉం ది. అంతకుముందు , భారత్ తమ మొదటి ఇన్నింగ్స్ లో దక్షిణాఫ్రికాను 266 పరుగులకు ఆలౌట్ చే యడంతో ఫాలో ఆన్‌ను ఎదుర్కోవలసి వచ్చింది. స్పిన్నర్ స్నేహ రాణా 8 వికెట్లు , దీప్తి శర్మ రెండు వికెట్లు

పడగొట్టడంతో 84.3 ఓవర్లలో 266 పరుగులకు దక్షిణాఫ్రికా ఆలౌటైంది.

**NSD**

**LPG PRICE DROP**

ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వాణిజ్య వంటగ్యాస్ సిలిండర్ ధరను 30 రూపాయలు తగ్గించారు. 19 కిలోల వాణిజ్యం వంటగ్యాస్ సిలిండర్ తగ్గించిన ధర ఈరోజు నుంచి అమలులోకి వచ్చింది. ధరల తగ్గుదల కారణంగా 19 కిలోల వాణిజ్య వంటగ్యాస్ రిటైల్ సిలిండర్ ఒక్కింటి ధర ఢిల్లీలో 1,646 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. గత నెలలో ఈ సిలిండర్ ధర 1,676 ఉన్న సంగతి తెలిసిందే.

**NSD**

**TELANGANA- FOUR DIED**

తెలంగాణలోని నాగర్ కర్నూల్ల్ జిల్లా వనపట్ల గ్రామంలో ఒక ఇంటి గోడ కూలి ఒకే కుటుంబంలోని నలుగురు చనిపోయారు. ఒకరు గాయపడ్డారు. గత రాత్రి భారీ వర్షాల కారణంగా ఈ గోడ కూలిందని పోలీసులు తెలిపారు. జి. భాస్కర్ అనే స్థానికుడు తీవ్రంగా గాయపడగా, అతని భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు అక్కడికక్కడే చనిపోయారు. గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించారు.

**NSD**

**NEW CRIMINAL LAWS**

The three New Criminal Laws - Bharatiya Nyaya Sanhita, 2023, Bharatiya Nagarik Suraksha Sanhita, 2023 and Bharatiya Sakshya Adhiniyam, 2023, come into force from today. The government of India has held regular meetings with States and Union Territories and they are fully geared up in terms of technology, capacity building and awareness generation to implement the new Criminal Laws. As the new Criminal Laws laid emphasis on technology in investigation, trial and court proceedings, National Crime Records Bureau (NCRB) has made 23 functional modifications in the existing Crime and Criminal Tracking Networks and Systems (CCTNS) application. It is

also providing technical assistance to the States and UTs for seamless transition to the new system. To implement the new Criminal Laws, training of the Police and investigating authorities have been done for a smooth transition into the system. Discussions and in-depth analysis have been covered through news bulletins, programs and discussions and social media platforms of Doordarshan and Akashvani. Public Awareness flyers, interaction programs, informational websites, ministerial level webinars have also been held.

**ANKIT : PAWAN DPP 01.07.2024**

**PAR-MOTION OF THANKS**

Both the Houses of Parliament today took up discussion on Motion of Thanks on President Droupadi Murmu's address to the joint sitting of the Lok Sabha and the Rajya Sabha. In the Lok Sabha, BJP MP Anurag Singh Thakur while participating in the discussion, lauded the initiatives taken by the government in the last ten years for the welfare of people and speeding up the economy. He said, 25 crore people have been uplifted from poverty and the government has provided 80 crore people free foodgrain under the PM Garib Kalyan Ann Yojana. Taking a dig at the previous UPA government, he said, the economy was in the fragile five category when they were in power, now the country has become the fifth largest economy and soon it will become the third largest. He also accused the previous UPA government for rampant scams, crony capitalism and policy paralysis. The discussion is underway. Earlier, when the House met, Leader of Opposition Rahul Gandhi raised the issue of alleged irregularities in the NEET exam. He said, a message should be disseminated to the country, from Parliament that they want to give a message to students that the NEET issue is important for the Parliament. Defence Minister Rajnath Singh said, Parliament proceedings are carried out based on some rules and traditions. He urged the Opposition that any discussion should be done only after the Motion of thanks on the President's address. Later, Opposition members staged a walk out from the House over the NEET issue.

In the Rajya Sabha, when the House met this morning, Chairman Jagdeep Dhankhar disallowed the adjournment notices moved by the opposition members. Later the House took up discussion on the President's address to the joint sitting of both the Houses of Parliament. Participating in the discussion, Leader of Opposition Mallikarjun Kharge said the address should have been a vision statement and how the challenges were to be addressed but lacked such points and directions. He alleged that it has nothing for

poor, Dalit and minorities and it has only to laud the government. Mr. Kharge questioned the decision to relocate the statues of Mahatma Gandhi, Dr B R Ambedkar and Chhatrapati Shivaji from one spot to another in the Parliament House complex. The Chairman rejected Mr. Kharge's comments saying criticism for the sake of criticism is not right.

<><><> **PARLIAMENT TEAM/1157 HRS**

**ANKIT DP-I 01.07.2024**

**PM-SAMPATHAN**

Prime Minister Narendra Modi has expressed grief on the demise of Veteran Sri Lankan politician and Tamil National Alliance leader R Sampanthan. In a social media post, Mr Modi said, he will always cherish fond memories of meetings with him. He said, R Sampanthan relentlessly pursued a life of peace, security, equality, justice and dignity for the Tamil nationals of Sri Lanka. Mr Modi said, He will be deeply missed by his friends and followers in Sri Lanka and India. The Prime Minister expressed condolences to the family and friends of R. Sampanthan. The veteran leader was elected six times to the Sri Lankan Parliament and also served as Leader of Opposition.

**<><>ANUPAM/1132**

**ANKIT DP-I 01.07.2024**

**LPG PRICE DROP**

Oil marketing companies have reduced the prices of commercial LPG gas cylinders by 30 rupees. The price change for a 19 kilogram commercial LPG cylinder will come into effect from today onwards. Due to the drop in price, the retail sale price of 19 kg commercial LPG cylinder in Delhi will be one thousand 646 rupees. This follows a drop in price that was brought last month when the retail price 19 kg commercial LPG cylinders was reduced by 69 rupees 50 paise in Delhi to one thousand 676 rupees.

**<><>ADARSH/1058**

**ANKIT : PAWAN DPP 01.07.2024**

**PARLIAMENT - INDIA BLOC PROTEST**

The opposition INDIA bloc has staged protest outside the Parliament today alleging the misuse of government agencies ED and CBI. Leader of the Opposition Rahul Gandhi and other senior leaders of the opposition parties joined in the protest. They are also demanding release of jailed AAP ministers.

><><>**MANAS/MAIL/1052 HRS**

**ANKIT: PAWAN DP-I 01.07.2024**

**TELANGANA- FOUR DIED**

In Telangana, four members of a family died and one was injured when a wall of a house collapsed in Vanapatla village of Nagarkurnool district. Local police reported that the incident occurred last midnight due to heavy rainfall. A resident of the village, G. Bhaskar, sustained serious injuries, while his wife Padma, aged 28, and their two daughters aged 6 and 7, along with their 15-month-old son, died on the spot in the incident. The injured individual has been admitted to the hospital for treatment.

<><><>**M S LAKSHMI/HYDERABAD/MAIL/1041 HRS**

**SHUKLA :: HK MP-I 01.07.2024**

**AMARNATH YATRA- SRINAGAR**

The annual pilgrimage of Shri Amarnath Ji in south Kashmir Himalayas is going on smoothly with each passing day with religions fervour and gaiety. The 52 day long Amarnath Ji Yatra will conclude on 19th August this year on the auspicious occasion of Shravan Poornima which also coincides the festival of Raksha Bhandan. More from our Srinagar Correspondent:

**(V/C-SUNIL KOUL)**

"As many as 28, 534 pilgrims visited the holy cave shrine of Shri Amarnath Ji to have darshan of the naturally formed ice lingam since the commencement of the pilgrimage. Stringent security arrangements have been put in place for the smooth conduct of the Yatra. Thousands of security personnel from the police, Central Reserve Police Force, Indo-Tibetan Border Police and other paramilitary forces have been deployed along the route. Aerial surveillance is also being carried out. As per the reports, there is a huge rush of pilgrims at twin base camps of Nunwan and Baltal. Thousands of yatris have reached the two base camps from different parts of the country to embark upon the holy yatra of Shri Amarnath Ji.

However, the enthusiastic Yatris said they are fully satisfied with the arrangements made by the administration and Shrine Board. Some yatris who have been visiting the cave shrine for last many years said that the arrangements are much better this time and yatris don’t face any problem.

They also expressed their happiness over the hospitality shown by the local people of Kashmir who greet yatris at many places enroute after entering Valley of Kashmir. Meanwhile, a fresh batch of 6461 Yatris left the Bhagwati Nagar Base Camp in Jammu in the wee hours today. 2321 pilgrims left for Baltal Base Camp whereas 4140 pilgrims left for Nunwan-Chandawari Base Camp in a cavalcade of 265 vehicles amid tight security cover. SUNIL KOUL, AIR NEWS, SRINAGAR."

**SUNIL KOUL/SRINAGAR/MAIL/0727**
**ANKIT DP-I 01.07.2024**

**NEET RETEST RESULT**

The National Testing Agency - NTA today declared the revised result of 1563 candidates and rank of all Candidates of NEET (UG) exam after the Re-Test. The NTA said in a release that the revised Score Cards of all Candidates are available on its website. Candidates can login to the website and access their respective revised Score Cards at the website "**exams (dot) nta (dot) ac (dot) in (slash) NEET".**

**<><>ADARSH/1014**

**ANKIT DP-I 01.07.2024**

**BJP-WEST BENGAL**

The BJP today hit out at the ruling Trinamool Congress, alleging that it is spreading hooliganism in West Bengal. Briefing media in New Delhi, party spokesperson Gaurav Bhatia alleged that TMC chief and West Bengal Chief Minister Mamata Banerjee does not believe in the Constitution and its values. He also alleged that She has given liberty to her goons to do whatever they want. He said, Like Sandeshkhali, the ugly face of Mamata's rule in visible everywhere in West Bengal. Mr Bhatia said, the flogging and physical abuse of a man and woman at a public place in North Dinajpur is nothing but another display of misrule of TMC Government and an open violation of the values of Constitution in the state. He also questioned the silence of India block leaders Mallikarjun Kharge, Sonia Gandhi, Rahul Gandhi and Akhilesh Yadav on this issue.

**<><>ANUPAM/1149**

**ANKIT DP-I 01.07.2024**

**NADDA-WEST BENGAL**

BJP president J P Nadda today said that as horrific video has come to light from West Bengal, reminding of the brutalities that exist only in theocracies. In a social media post, Mr Nadda said, to make matters worse, the TMC cadre and MLAs are justifying the act. He said, be it Sandeshkhali, Uttar Dinajpur or many other places, Didi’s West Bengal is unsafe for women.

**<><>ANUPAM/1150**

**AMIT DP-II 01.06.2024**

**WOMEN'S CRICKET**

In Women's Cricket, the one off test match between India and South Africa is underway at the M.A. Chidambaram Stadium in Chennai. In their second innings on fourth day, visitors South Africa were _______ for ______ in__________ overs . They trail by _________ runs

Earlier, India bowled out the Proteas for 266 in their first innings, forcing to face follow on. Spinner Sneh Rana scalped eight South African wickets, to become the third woman to bag an eight-fer in Test cricket.
Rana's exceptional spell, along with Deepti Sharma's two wicket haul bowled out the visitors for 266 in 84.3 overs. Following their deficit, South Africa was asked to follow-on after failing to match India's formidable first innings total of 603 for six.

**<><><>SANJEEV/NET/1123**